క. యౌవనవిభ్రమసంపద
ప్రోవులుగాఁ బోసి నలువ ౼ పొలివోకుండన్
భావించి శ్రీలముద్రలు
గావించె ననంగ నింతి ౼ కర్ణము లమరున్. 158

చ. కలువలుదమ్ములున్మణుఁగుఁ౼గారుమెఱుంగులుసంచలించుశు
క్తులుమనుఁగుంజకోరములు౼కుంటుచునుండునభంబునందు వె
న్నెల వెలవెల్లఁ బాఱు హరి౼ణీతతికానలఁగ్రుమ్మరున్ బ్రసా
దలలితకాంతులం దనరు ౼ తన్వికనుంగవఁ బోల కెప్పుడున్.

మ. హరి[1]నీలాలకఫాలపట్టికకు నీ౼డై యుండు నే నంచు శం
కరునింగూర్చి తదీయజూటవని గం౼గాతీరదేశంబునం
దరుదారం దపమాచరింపుచుఁద్రియా౼మాధీశుఁడున్నాఁడనన్
మఱి తత్తుల్యము లింక నెన్నఁ గలవే౼క్ష్మామండలిన్ వస్తువుల్.

తే. పాంథపక్షికులముఁ ౼ బట్ట నమిలిపురి
గూఁడు నిలిపి యురులు ౼ గూడఁ దీర్చి
నలరువిలుతుఁ డనఁగ ౼ నెలవంకకురులతోఁ
గీరవాణి కొప్పుఁ ౼ గీలు కొప్పు. 161

సీ. తోరంపుఁగ్రొత్తల౼త్తుకదూదిజేకుల
నెనయ ముత్తైపుఁ జేరు ౼ లిడ్డయట్లు
సైకతస్థలమున ౼ శరలక్ష్యముగఁ జేసి
వలరాజు పూఁదీఁగె ౼ నిలిపి నట్లు

---

1 నీలాలకి—మూ.

సీ. పలుమాఱు నీవు చెప్పఁగ భవదభిమత
మేటికిఁ గాదన నిష్టమైన
లాగునఁ జేయు మొల్లమునకుఁ దోఁచిన
యాగామి పరికింపు మంటిఁగాక
యది యట్టులుండె నందాత్మజున కెయిత్తు
ననుచుఁ బేర్కొచ్చి నీకాడ నేల ?
దైవ మాతనికి నీతరలాక్షి సృజియించె
నేని నన్యులకది యేలదక్కు
తే. నట్ల యయ్యెడుఁ గాక నాకైనహాని
యేమి ? శోభన మేరికి నింపుగాదె
యైన విను మింక నొక్కటి యవధరించి
యఖిలజనులకు సమ్మతమైన మాట. 108

మ. జననాథత్వముఁ బ్రాభవంబునుమహైశ్వర్యంబునుంగల్గియుం
జనునే పెండిలి డాఁగిసేయ నఖిలక్ష్మాపాలలోకంబు శో
భనసౌభాగ్యము చూడరావలదె సంభావించియుష్మత్తపో
ధనసామర్థ్యములుగ్గడింపుచుమహోత్సాహంబుదీపింపఁగన్.

క. ప్రియబంధుజనుల యనుమతి
రయమున జగమెల్లఁ బొగడఁ బ్రాభవభాగ్యో
దయము తెలర్పఁగ రాధా
స్వయంవరము నఖిలదిశలఁ జాటింపు తగన్. 110

వ. అప్పుడు. 111

ఉ. పిన్నటనుండియు న్నిగులఁ౯ జేర్చినప్రేముడిఁ జిత్తవృత్తి పై
కొన్నయనుంగు గొల్లతల౯గుత్తమగండయియున్నయట్టియ
వ్వెన్నుఁడు నాపై మనసు౯ వేయుట నిక్కమనంగవచ్చునే
వన్నెలమాటల న్మధుర౯వాణిననున్ భ్రమియించెఁగాకొగిన్.

ఉ. నారదుఁ డేటికిన్నుడువు౯ నావిధ మొక్కప్రయోజనంబుగా
నూరకపోయి యప్పలుకు౯ లుల్లమునంగొని లేనియాదటన్
గూరఁగ నేలయవ్విభున౯కున్ననుబోఁటులు లేరె బేలఁడే
వారక యిట్టివారి కయి౯వారపుమాటలు నమ్మవచ్చునే.

వ. అని బహుప్రకారంబుల నుగ్గడింపుచుఁ బ్రావృట్సమయకా
దంబినీజలధారలకు సారంగియుం బోలె నక్కురంగలోచన
సఖీసందేశమధురవచనంబులు గోరి యెదురుసూచుచునుండె
నట వ్రేపల్లెలోన. 126

క. ఏచందంబునఁ బంకజ
లోచన సిద్ధించుఁ దదవ౯లోకసకలనా
శ్రీచంద్రిక లే నెన్నఁడొ
కో చెలఁగుచుఁ గ్రోలుదును జ౯కోరకము క్రియ౯. 127

క. అనికోరుచు మదనవ్యథ
మన సెరియఁగ వేఁగుచున్న౯ మాధవు బృందా
వనమునకుఁ దెలిసి యొయ్యనఁ
గొని చని గోపకులు తమ్మి౯కొలఁకుల దండ౯. 128

గీ. లలితకిసలయ కుసుమఫ౯లప్రతతుల
విట్టపిఁగుచు మకరంద౯వృష్టిధార

కోకరి కందిచ్చి చూపుచు నుబ్బియుబ్బి
ద్రావఁదోడఁగిరి యుల్లా సరసముతోడ. 105

క. పోంగులు దీర్చక యొక్కకు
రంగేక్షణ తాళమధువు ద్రావఁగ సఖి లీ
లం గదియవచ్చియూఁదెం
జంగున నదిదానివక్త్రజలజముగప్పెన్. 106

ఉ. వెన్నెల రాతిగిన్నె నొక వెంగలికాంత సురారసంబుఁదాఁ
జెన్నెసలారఁ బోసి చవిచే నుపదంశము దెచ్చునంతలో
వెన్నెల సోఁకి గిన్నియు స్రవించిన నచ్చటి కల్లుసూచి నా
గిన్నియసంచుగూర్చి తోలఁగించితి రేయనిదూఱెనింతులన్.

క. తరుణీకరమధుపాత్రాం
తరబింబితచంద్రబింబతతు లలరారెన్
సిరిదోలఁకు నిండుకొలఁకున
వికసితకుముదప్రసూనవితతులు వోలెన్. 108

క. మదిరాక్షి యొకతె యైక్షవ
మదిరారస మాని యాని మదనాతురయై
కదిసి నిజేశ్వరుకమ్మని
పెదవమృతముఁ గ్రోలి రెట్టిఁ బేర్కొని పోగడెన్. 109

క. చెలిమద్యము వోసిన నొక
యలికుంతల ద్రావఁ బోయి యధరారుణదీ
ప్తుల నెఱ్ఱనైన శోణిత
జలమని మౌగ్ధ్యమునఁ బాఱఁ జల్లెఁ గినియుచున్. 110

నీ కాంతయెవ్వని నేకాంతరతిఁ దన్పు
నతఁడు చిదానంద మనుభవించు

తే. సీతలోదరి కరుణకు నెవ్వఁడర్హుఁ
డతని మన్ననఁగోరుదు రమరముఖ్యు
లీచకోరాక్షిపదధూళి యెవనియలిక
మంటునాతనిసోఁక దనంగపీడ. 230

క. మధురాధరాధరీకృత
మధుధారామిక్షు నీకమలనేత్రఁగళా
నిధికిం బురుషోత్తమునకు
విధాతసృజియించె నొకొ ప్రవీణత వెలయన్. 231

వ. అని సాత్త్వికభావకలితలలితశృంగారచేష్టాకులమనోహరా
కృతులై యమ్మదవతీరత్నంబు కెలంకుల, 232

క. పులకలు దోర్దండంబులఁ
దిలకింపఁగ నొక్క వసుమతీవరతనయుం
డలవోక మాదిఫలమన్
ఫలమునఁ జిన్నారినఖరపంక్తులు నిలిపెన్. 233

క. నూనూఁగుమీసముః పైఁ
జేనించి లతాంగిమేని చెలువంబునఁ జూ
పానుకొలిపి ప్రమాన్పడియొక
భూనాయకుఁ డుండె వ్రాఁతబొమ్మయుఁబోలెన్. 234

ఢోడక కొని చనుటకు వడఁ
కాడెనుమది నొక్కపెట్ట యాక్రందించెన్. 6

వ. అప్పుడు. 7

మ. పటుగోపారుణితేక్షణంబులఁ బ్రలంబద్వేషి మున్నాడి యు
త్కటవేగంబునఁ దేటిపై కుటికి దోర్దండంబులుప్పొంగ నొ
క్కటవిల్లెక్కిడి కేలఁ గ్రూరశరముం గ్రస్ఫూర్తిమైఁ ద్రిప్పుచున్
గుటిలాత్మా! యెటువోయెదంచుఁ దగిలెన్ గోవిందుఁ డుద్యద్గతిన్.

శా. ఘంటాకింకిణి నిస్వనంబులు చెలంగఁగన్ దార్క్ష్యకేతుప్రభల్
మింటంబర్వహరుల్ సమీరములువోలెంబోవఁగా దైత్యుతే
రంటంబాఱె రథంబు రాధిక భయోద్యద్గ్రీవమై చూడ వె
న్వెంటన్ రాముఁడు గోపకాళియుఁ దగన్ నేత్రోత్సవంబై వడిన్.

క. కూడుకొని రపుడు శౌరియుఁ
గూడెననుచు [1]నాశ యెడలఁ గుటిలుఁ డదృశ్యుం
డై డాఁగె నసురపతి; హరి
జాడకు నొకకొంత దొలఁగి సైన్యముఁ దానున్. 10

మ. అతివేగంబున నల్లు శార్ఙ్గి గడుడాయ న్వచ్చి సేనాసమ
న్వితుఁడై కన్పడకున్న మాయఁ గొలిపెన్ వ్రేఁడంచు లీలన్ జగ
త్రితయంబున్ దనమాయఁ గప్పు చతురశ్రేష్ఠుండు దన్మాయ సం
గతిగా వైష్ణవశక్తిఁ దూల్చి కని యాక్రవ్యాదుతో నిట్లనున్.

1 డిఁయను. (మూ)

సీ. మంజరీ కుచకుంభ । మండలి పుష్పాడి
పయ్యెద దిగజాఱి । బయలుపడఁగ
మధుకరశ్రేణిమా ర్గ్రి। మధురదృక్తతి మొగ్గ
సిగ్గుమఱుంగునఁ । జీరువాఱ
సైకతోన్నతకటి। చక్రదేశంబునఁ
గలహంసమేఖలా। క్వణనమెసఁగఁ
జిగురాకుమోవిపై । నిగిడికుందద్యుతి
స్మితరుచి చంద్రికల్ । చెంగలింప
తే. నన్యభృతసుత మధురవా। క్యములతోడ
వాసనల మేనిలోపలి । వలపుఁ జిలికి
వల్లభయుఁబోలె వనలక్ష్మి । వనజనేత్రు
హృదయ పద్మంబునకుఁ జాల । నింపొనర్చె. 147

వ. అప్పుడు. 148

ఆ. వె. చిత్తవృత్తియెఱిఁగి । చెలఁగి సంభ్రమలీల
నీరజాతపత్త్రి । నేత్రుచేతి
శంఖచక్రపుష్ప । చాపశరము లందు
కొని తొలంగి చనిరి । గోపసుతులు.

ఉ. సంతసమారఁ బ్రాణవిభు। సంగతిడగ్గఱి యేకశయ్యనా
యింతివసించె నెమ్మొగమొ। కించుకయడ్డముసేసిసిగ్గుతోఁ
గంతుఁడు మానసంబు చెలి। కానిగతిఁ గిలిగింతవెట్టఁగా
నెంతయుగుబ్బచన్నులపఁ। యింబులకాంకురరాజినిల్పుచుఁ.

మ. చెలిచుట్టిచ్చిన వీడ్యమందుకొని యాశీతాంశు బింబాస్యసి
గ్గులమార్గోమున లేఁతనవ్వొలయఁ జఱకెత్తు ఘోణవీక్షల్ కెలం
కులఁ ద్రొక్కంగరవల్లి లేఁబులక లంకూరింప నవ్వారిగా
నలసప్రక్రియనిచ్చె నెయ్యమలరం బ్రాణేశు కెంగేలికిన్. 153

క. చెలియొత్తి చెప్పనగుచున్
జలజానన గఱచి యూకు సగమిచ్చిన నా
చెలువుండలరుచు నాతెఱఁ
జులకనఁగొనుచుం బ్రియోక్తిఁ జుంబనమడిగెన్. 154

క. వెలుపల సిగ్గరియును లో
పలదిట్టయునయ్యె నేని బాలికవఱలన్
గలికియగు నీవిధంబులు
గలవా రాధికకు వలపు గాదేపతికిన్. 155

సీ. ఆకందుకొనియొడి నునుపున బుజముపైఁ
జెయివేసికొనఁగోళ్ళఁ జెక్కుపుణుకుఁ
దాంబూలలహరిచేఁత జనించు చెమటార్చు
వెరపునఁ బయ్యెదఁ జెఱఁగుదిగుచు
మొలకట్టుమాణిక్యములు చక్కఁద్రోయుచు
జఘనమల్లలన సంస్పృశించుఁ
దలగడపైనొత్తి వెలికాలుసాచియం
గుళులు లోఁ దోడలసందులనిగుడ్చుఁ

ఆ. చతురశీతిబంధ ƒ చతురత్వములు చూపి
చెలువుఁ డలయు టెఱిఁగి ƒ చెంగలించి
గురునితంబబింబ ƒ కుచభారభరలీల
లోచనోత్సవముగ ƒ లేచియేచి. 170

సీ. ఒకకేలఁ బ్రాణేశు ƒ చికురముల్ గబళించి
కేలొక్కటురమున ƒ లీలనూఁది
యడుగుఁ గెందమ్ములు ƒ తొడలపై నొకకొంత
సమకొల్పి యర్థంబు ƒ శయ్యమోపి
కించిదుదంచితా ƒ కుంచితగతులచే
మొలనూలి చిఱుఘంటి ƒ కలు చెలంగఁ
జిన్నికౌనసియాడఁ ƒ జేయుపయోధర
ముల గుబ్బసరములు ƒ ముడివడంగఁ

తే. దనుతరస్వేదబిందుసుం ƒ దరముఁ దరళ
చూర్ణకుంతల పంక్తి ƒ భాసురము మంద
హాసగర్భంబునై వద ƒ నాబ్జ మలర
సరసపురుషాయితక్రీడ ƒ సలిపె నింతి. 171

క. కమలాక్షి యుపరికేళీ
సమయంబున నుల్లసిల్లె ƒ సరసక్రీడన్
గమలజముకుళాగ్రంబునఁ
గొమరారెడు పసిఁడి యంచ ƒ కొదమయుఁ బోలెన్. 182

తే. గాని బెదరవ యింపైన కొమానసముల
గొల్లగుబ్బెత లుల్లంబుగొలుల్లసిల్ల
నాత్మవల్లభుఁ గూడి యకొయ్యమునఁ జొచ్చి
కలికి తరఁగలఁ బడి యీఁదుకొక్రందు దగిలి. 226

క. ఆ లోలాక్షుల చలదృ
గ్జాలములకు స్రుక్కుఁ జక్రకొచయమిందురుచి
శ్రీలని యిందీవరదళ
మాలిక లని సుడియు మత్తకొమధుకరరాజుల్. 227

క. తరుణీకంకణ నినద
స్ఫురణలు గాదంబ చక్రకొములరవము మదో
ద్ధుర మధుకరోత్కరశ్రుతి
విరావములు యమున లోనకొపీనులు దనిపెన్. 228

సీ. కలువఱేకులుగావు కొ కలికి బేడిసలివి
కావు చంచలకటాకొక్షములు కాని
క్రొన్నురువులుగావు కొ కుముదషండములివి
కావు క్రొమ్మించునకొగవులుగాని
వీచికల్ గావరకొవిందనాళములివి
కావు దోర్వల్లీయుకొగములుగాని
చక్రముల్ గావు కంకొజాతకోశములివి
కావు బిత్తరిచన్నుఁ కొ గవలుగాని

